# FORUM FOR A BETTER HYDERABAD

"DECCAN ACADEMY" ,St.No.12, Himayatnagar, Hyderabad -500029
Mobile: 8106721111/9030626288, Fax: 0091-40-27635644
E-mail: betterhyd@yahoo.co.in website:hyderabadgreens.org

## Report on Forum's 18th Anniversary Celebrations

**"The Theme of the program was "No Plastic"**

01.06.2018

హైదరాబాద్

**'ప్లాస్టిక్ సవాళ్ళను అధిగమించాలి'**

**....కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బి.వినోద్‌కుమార్**

ప్లాస్టిక్ పెనుభూతంగా మారి విసురుతున్న సవాళ్ళను ప్రత్యామ్నాయ మార్గాలతో అధిగమించాలని కరీంనగర్ పర్మఎంటు సభ్యులు బి.వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. ఫోరం ఫర్ ఎ బెటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్స్‌లోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో సంస్థ 18వ వార్షికోత్సవం, ప్రపంచ పర్యావరణ వారోత్సవాల సమదర్భంగా శు క్రవారం నిర్వహించిన ప్రత్యేక సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్లాస్టిక్ వినియోగాల్ని తగ్గించేందుకు ప్రజలను చైతన్యవంతులను చేసే కార్యక్రమాలు అన్ని స్థాయిలలో అవసరమని చెప్పారు. హైదరాబాదు మహా నగరంలో ఇటీవలి కాలంలో ట్రాఫిక్ విపరీతమవడంతో పర్యావరణ కాల్యుం పెరుగుతూ సమస్యలకు కారణమవుతున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జారీచేసిన ప్లాస్టిక్ నియంత్రిత మార్గ నిర్దేశకాలను పాటిసూఖీత ప్రత్యామ్నాయ వాడకాల అన్వేషణ జరగాలని ఆయన సూచించారు. ట్రాఫిక్ కాలుష్య నివారణ మార్గాలపై దృష్టిని సారించాలన్నారు. హైదరాబాదుకు త్వరలోనే 24 గం॥లపాటు సంగూరు కృష్ణా, గోదావరిలను అనుసంధానం చేస్తూ నిరంతర నీటిని పంపిణీ చేయనున్నామని ఇందుకోసం ఔటర్ రింగురోడ్‌లో పైపులైను పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. తెలంగానలో ఒకటికి మూడవ వంతు ప్రజలు హైదరాబాదులో నివాసముంటున్నారని గుర్తుచేశారు. నగరానికి ఎలాంటి సమస్య లేకుండా విద్యుత్తు సరఫరా జరుగుతున్నదన్నారు. హైదరాబాదును పర్యావరణపరమగా పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వినోద్‌కుమార్ చెప్పారు.

సభకు అధ్యక్షతవహించిన ఫోరమ్ ఫర్ ఎ బెటర్ హైదరాబాదు అధ్యక్షులు ఎం.వేదకుమార్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడాలంటే ప్రకృతిని కాపాడుకుంటూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని చెప్పారు. అహ్మదాబాద్ సెప్ట్(సిఇపిటి) యూనివర్సిటీ సంటర్ ఫర్ కన్వర్వేషన్ స్టడీస్ మాజీ శాఖాధిపతి ప్రొ॥ రబీంద్ర జె వసవాడ, జెఎన్ఎఫ్ఏయు వైస్ ఛాన్సలర్ ప్రొ॥ కవితా దర్యాణిరావు, మాజీ ఐఏఎస్ అధికారి ఎం.గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుం సవాల్‌గా మారిన పర్యావరణ పరిరక్షణ ప్రణాళికతో సాధించవలసిన అతి ముఖ్యమైన పని అని అభిప్రాయపడ్డారు. పలు పర్యావరణ పరిరక్షణ చర్యలను వారు సూచించారు. కార్యక్రమంలో తెలమగాణ ప్రభుత్వ పట్టణ ప్రణాళిక సంచాలకులు కె.విద్యాధర్, మాజీ ఐఎఫ్ఎస్ అధికారి ఎస్‌డి ముఖర్జీ, ఫోరమ్ ఫర్ బెటర్ హైదరాబాదు ఉపాధ్యక్షులు ఎంహెచ్ రావు, కోశాధికారి రావు విబిజె చెలికాని, సహాయ కార్యదర్శి సంఘమిత్రమాలిక్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ శోభాసింగ్, ఫోరం మెంబర్ ఆర్.కె.సిన్హా, ఒఎమ్ డెబారా, మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డిగారు, శ్రీనివాస్‌రెడ్డి-అప్సా, మరియు శ్రీమతి జె.గాయత్రి, డైరక్టర్, మరియు విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు-జెబిఆర్ ఆర్కిటెక్చర్ కాలేజి, ఎస్‌వి కాలేజ్ ఆఫ్ ఆర్కిటెక్చర్, వివిధ స్కూళ్ళనుండి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు, అప్సా ప్రతినిధులు.... తదితరులు హాజరైనారు.

**కె.ప్రభాకర్**
**కో-ఆర్డినేటర్,**
**ఫోరమ్ ఫర్ ఎ బెటర్ హైదరాబాద్**